రేవంత్‌కు తలొంచిన అందెశ్రీ

ఉద్యమకారులపై రేవంత్ తుపాకీ ఎక్కుపెడితే.. 'లాఠీలు విరిగిన లడాయి మానం' అన్నోడు అందెశ్రీ

జయ జయహే తెలంగాణ.. రాష్ట్ర గేయంగా చేసేందుకు నాడు కేసీఆర్ మార్పులు, చేర్పులు చేద్దామంటే ఒప్పుకోని రచయిత అందెశ్రీ.. నేడు సీఎం రేవంత్‌రెడ్డికి తలొంచారని మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ సాంస్కృతి సారథి మాజీ చైర్మన్, ప్రముఖ కళాకారుడు రసమయి బాలకిషన్ విమర్శించారు. కొన్ని మార్పులు, చేర్పులతో రాష్ట్ర గీతంగా చేయాలని కేసీఆర్ అడిగారని, దానికి అందెశ్రీ ఒప్పుకోనంటూ వెళ్లిపోయారని, దానికి తానే ప్రత్యక్ష సాక్షినని తేల్చిచెప్పారు. ఈ విషయం నాటి జేఏసీ చైర్మన్ కోదండరాంకు కూడా తెలుసని, ఇప్పుడు ఎందుకు నోరు విప్పతలేరని ప్రశ్నించారు. అదే గీతానికి నేడు సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో మార్పులకు ఎలా ఒప్పుకున్నారని అందెశ్రీని ప్రశ్నించారు. ఆనాడు రాష్ట్ర గేయంగా కాకపోవడానికి ముమ్మాటికీ అందెశ్రీయే కారణమని స్పష్టం చేశారు. మార్పు అంటే లోగోలు, తోరణాలు మార్చడం కాదని, ప్రజాభీష్టంగా పాలించడమని సీఎం రేవంత్‌రెడ్డికి హితవు పలికారు. ప్రస్తుత పరిస్థితులను చూస్తుంటే.. 'పోరాటం ఇంకా మిగిలే ఉన్నది' అనే విషయం తేటతెల్లం అవుతున్నదని అభప్రాయపడ్డారు. పది వసంతాల తెలంగాణ సందర్భంగా 'నమస్తే తెలంగాణ'తో రసమయి బాలకిషన్ ఉద్యమం, అనంతర కాలంనాటి పలు విషయాలను పంచుకున్నారు.

- ఆ లాఠీలతో దాడి చేయించిన వారివైపు ఎందుకున్నడు?
- రాష్ట్ర గీతం కాకపోవడానికి అందెశ్రీయే కారణం
- 'జయ జయహే'ను నాడు తగ్గిస్తమంటే ఒప్పుకోలే
- నేడు సీఎం రేవంత్‌రెడ్డి మారుస్తానంటే అంగీకరించిండు
- 'నమస్తే తెలంగాణ'తో మాజీ ఎమ్మెల్యే, ప్రముఖ కళాకారుడు రసమయి బాలకిషన్

నమస్తే తెలంగాణ : 15 ఏండ్ల పోరాట తెలంగాణ, పదేండ్ల అభివృద్ధి తెలంగాణ గురించి ఉద్యమకారుడిగా మీకెలా ఉంది?

రసమయి బాలకిషన్ : (చేతులు జోడించి) అందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు. తెలంగాణలో జరుగుతున్న అవిశ్రాంత పోరాటాలకు ఒక సాంస్కృతిక ఉద్యమం తోడైతే ప్రజల్లో చైతన్యం వస్తుందనేది నాటి ఉద్యమ సారథి కేసీఆర్ ఆలోచన. ఓసారి నా పాట ఆవిష్కరణకు రవీంద్రభారతికి కేసీఆర్ వచ్చారు. సుద్దాల అశోక్‌తేజ, భారతి, అందెశ్రీ, గూడ అంజన్న, గోరటి వెంకన్న, దయా నర్సింగ్, జయరాజు వంటి ఎంతోమందితో ఆ రోజు ఐదుగంటలపాటు సాంస్కృతిక ప్రదర్శన జరిగింది. ఆ ప్రదర్శన చూసిన కేసీఆర్ ఆలోచన లోంచి పుట్టుకొచ్చిందే సాంస్కృతిక ఉద్యమం. దాన్ని ఒక ఆయుధంగా గ్రామగ్రామానా తీసుకెళ్లినం. గ్రామల్లోని కవులు, కళాకారులను కలుపుకున్నాం. 'ధూంధాం'లతో తెలంగాణ రాష్ట్ర సాధనకు సాంస్కృతిక ఉద్యమాన్ని ఐక్యంగా ముందుకు తీసుకెళ్లినం. ఆ పోరాటాల తెలంగాణ నుంచి దేశం మొత్తం తలెత్తిచూసిన అభివృద్ధి తెలంగాణను చూసిన. నా జన్మధన్యమైంది. అయితే ప్రస్తుత పరిస్థితులను చూస్తుంటే.. 'పోరాటం ఇంకా మిగిలే ఉన్నది' అనేది మళ్లీ గుర్తుకొస్తున్నది.

తెలంగాణ ధుంధాం పాటల ప్రభావం ఎలా ఉండేది?

2001 సెప్టెంబర్‌లో జయశంకర్ సార్, కేసీఆర్ సార్‌తో చర్చల తర్వాత పాశం యాదగిరి, చింత స్వామి, మురళీమధు, నాగరాజు సహకారంతో మొదటి ధూంధాం కామారెడ్డిలో పెట్టినం. అంతా జన ప్రభంజనం. సుద్దాల అశోక్, భారతి, అందెశ్రీ, గూడ అంజన్న, గోరటి వెంకన్న, దయానర్సింగ్, జయరాజు వంటి కవులు, కళాకారులంతా ఒకే వేదికపై ఉండటం, తెలంగాణ బతుకు, కన్నీటిని, పోరాటాలను ఒక్కో పాటలో ఆవిష్కరిస్తుంటే జనం తెల్లారిందాకా చూస్తుండిపోయారు. అప్పటివరకు సామాజిక అంశాలపైనే పాటలు రాసిన వాళ్లంతా.. పోరాటాలు, తెలంగాణ రావాల్సిన ఆవశ్యకత, కొత్త పోరాట పంథాలు, దీన బతుకులపై పాటలు, సాహిత్యం రాయడం మొదలు పెట్టారు. ఆ తర్వాత సంగారెడ్డి, సిద్దిపేట, లలిత కళాతోరణం (2006)లో పెట్టిన ధూంధాం సభలకు గద్దర్ వచ్చిండు. మా పాటలతో, ఆటలతో రాజకీయ నాయకుల్లో చలనం తీసుకొచ్చి, రాజీనామాలు చేయించేలా చేసినం. ఆ తరహా వ్యూహ రచనకు ఉద్యమసారథి కేసీఆర్ ఆద్యుడు. ప్రజల కోరిక మేరకు నాటి టీఆర్ఎస్ నేతలు రాజీనామాలను గడ్డిపోచల్లా విసిరేశారు. కోదారి శ్రీనివాస్, వరంగల్ శ్రీనివాస్, భిక్షపతి, ఏపూరి సోమన్న, కిశోర్, మిట్టపల్లి సురేందర్, సాయిచంద్ ఒక్కొక్కరిది ఒక్కో పాటల పంథా. ఉద్యమ సమయంలో ధూంధాంలతో ఓలలాడించినం.

నాడు సాంస్కృతిక ఉద్యమానికి ప్రోత్సాహం ఎవరు?

అప్పుడు, ఇప్పుడూ.. పాటను, కళాకారులను పట్టించుకున్నది కేసీఆర్ ఒక్కరే. చంద్రబాబు, రాజశేఖర్‌రెడ్డి మమ్మల్ని పాటలే పాడని య్యకపోయ్యేది. ప్రభుత్వ ఉద్యోగిగా ఉన్న గోరటి వెంకన్న.. గొంగడి భుజాన వేసుకొని, వలసవాదులపై పాటలు ఎక్కుపెట్టిండు. అన్నకు తోడు సింగరేణి ఉద్యోగి జయరాజు అన్న. అప్పటికి నేనొక టీచర్‌ను. నాతోపాటు దేశపతి వంటి మరికొంతమంది.. మేము ఎవ్వరం ఉద్యోగాలను లెక్కచేయలేదు. పాటలను పాడనివ్వని పరిస్థితుల్లో కేసీఆర్ కదా మాకు అండగా ఉన్నది. ఆయన లేకపోతే మా పాటలు పాడనిచ్చేవారా? మేము చేసిన ప్రతి ధూంధాం వెనుక కేసీఆర్ శ్రమ ఉన్నది.

కేసీఆర్ సూచనలను అందెశ్రీ ఎందుకు ఒప్పుకోలేదు? నిజంగానే ఆ పాటను తొక్కిపెట్టారా?

ఆ నాడు పాటమొత్తం రాసి కేసీఆర్ దగ్గరకు వెళ్లి వినిపించినం. ఒక తల్లి సెంటుమెంట్‌తో ఆయన కొన్ని మార్పులు, చేర్పులు చెప్పిండు. మళ్లీ రాయించినం. మళ్లీ కొన్ని చెప్పిండు.. అందెశ్రీ ఒప్పుకోలేదు. అప్పటికే ఆ పాట వేదికల మీదికి వచ్చింది. తెలంగాణ ప్రజలంతా ఇది మన గీతమని పాడుకుంటుండ్రు. నేను 2004లో క్యాసెట్ రూపంలో తీసుకొద్దామని అనుకుంటుంటే ఎలాంటి మార్పులు చెయ్యొద్దని అందెశ్రీ చెప్పిండు. ఇప్పుడున్న పాటకు, అప్పుడున్న పాటకు కొన్ని మార్పులు ఉన్నాయి. 'కాకతీయుల కాంతిప్రభల కాంతిరేఖ రామప్ప, గోలుకొండ నవాబుల గొప్ప వెలుగే చార్మినార్' వంటివి కొన్ని లేవు. మార్పులు చేర్పులను ఇష్టపడని అందెశ్రీ.. కేసీఆర్‌తో మాట్లాడకుండనే వెళ్లిపోయిండు. ఇప్పటికీ 'జయజయహే తెలంగాణ' అనేది మన ప్రార్థనా గీతం అని అనుకున్నాం. ప్రజలు నిర్ణయించుకున్న ఈ పాటనే కొన్ని మార్పులతో రాష్ట్ర గీతంగా చేయాలని కేసీఆర్ అడిగితే.. మార్పులు చెయ్యనని అందెశ్రీ నాడు తెగేసి చెప్పిండు.

ఇప్పటికీ ఒక రాష్ట్ర గీతాన్ని ఎందుకు తీసుకురాలేకపోయారు?

'జయజయహే తెలంగాణ' రాష్ట్ర గీతమని అప్పట్నుంచి ఇప్పటివరకూ ప్రజలంతా పాడుకుంటున్నారు. దాన్ని ప్రజలు సొంతం చేసుకున్నారు. ఇట్లాంటి పరిస్థితుల్లో ఓ కొత్త గీతం తీసుకొస్తే ప్రజలు ఆమోదిస్తారా? ఇంకెన్ని కొత్త వాదనలు వచ్చేవి? కొద్దిపాటి మార్పులతో ఆ పాటను రాష్ట్ర గీతంగా ఆమోదిద్దామంటే ఆయన అస్సలు ఒప్పుకోడాయె. ఓ పాట రాష్ట్ర గీతంగా వచ్చేటప్పుడు సొంత వ్యక్తీకరణ ఉండదు కదా. అప్పుడు కూడా ఒక పల్లవి, నాలుగు చరణాలు ఉండాలనుకున్నాం. ఆయన పూర్తిగా ఉండాలన్నారు. ఆయన ఒప్పుకోనప్పుడు మనమేంజేద్దాం' అని కేసీఆర్ అన్నడు. అది రాష్ట్ర గీతం కాకపోవడానికి అందెశ్రీయే కారణం. దానిని అందెశ్రీ ఎందుకు ఒప్పుకోలేదో కోదండరామ్‌కు కూడా తెలుసు కదా. ఇవ్వాళ ఎందుకు నోరు విప్పుతలేరు? ఎంతోమంది సాహిత్యకారులు ఉన్నారు.. కేసీఆర్ అనుకుంటే ఎవరితోనైనా పాట రాయించి.. ప్రార్థనా గీతంగా పెట్టేవారు.

ఇప్పుడు రేవంత్‌రెడ్డి మార్పులకు అందెశ్రీ ఎందుకు తలొగ్గినట్లు?

అందెశ్రీ 'దొర తెలంగాణ' అన్నడు. రేవంత్‌రెడ్డి ఆయనకంటే పెద్దదొర కదా. అప్పుడు మేము మార్పులు, చేర్పులు చేద్దామంటే ఇట్లాగే ఉండాలని అన్న అందెశ్రీ.. ఇవ్వాళ రేవంత్‌రెడ్డి దగ్గర మోకరిల్లి ఎందుకు మార్పులకు ఒప్పుకున్నాడు? నాడు మార్పులకు అంగీకరిస్తే 2014 తొలి అవతరణ వేడుకల్లోనే ఇది రాష్ట్రగీతం అయ్యేది. నాడు ఉద్యమకారులపై లాఠీదెబ్బలు కొట్టిన, తుపాకీ తూటాలు వేసిన వారివైపే నేడు అందెశ్రీ చేరిండు. తెలంగాణ ఉద్యమకారులపై గన్ను ఎక్కుపెట్టినోడు రేవంత్‌రెడ్డి. ఆయన ఉద్యమకారులపై తుపాకీ ఎక్కుపెట్టినప్పుడే.. 'లాఠీలు విరిగిన లడాయి మానం' అని నువ్వే కదా రాసింది.

రాజముద్రలో లోగోల మార్పుపై మీరేమంటారు?

కేసీఆర్ కొన్నేండ్లపాటు ఉద్యమాన్ని నడిపించిన వ్యక్తి. రాష్ట్రాన్ని పదేండ్లు పాలించిన వ్యక్తి. ఏది బాగుంటుందో ఆయనకు తెలియంది కాదు. ఏ రాచరికపు వ్యవస్థలోనైనా మంచిని తీసుకోవడంలో తప్పు లేదు. అద్భుతమైన పరిపాలన కాకతీయులు అందించారు. ప్లేగు వ్యాధి నిర్మూలనకు గుర్తుగా చార్మినార్ నిర్మించారు. మంచిని స్వీకరించు, చెడును వదిలెయ్. పేర్లు మార్చడం, గుర్తులను చెరిపేయడం కన్నా.. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో శ్రద్ధ చూపితే.. ప్రజలు ఆదరిస్తారు. తెలంగాణలో నిజమైన పిచ్చి తుగ్లక్ ఉన్నారంటే ఒక్క రేవంత్‌రెడ్డి మాత్రమే. నువ్వు ఏమైనా చెయ్.. కానీ తెలంగాణ ఆత్మజోలికి వస్తే.. ఊరుకోం. ముఖ్యమంత్రి స్థాయి ఆలోచన గొప్పగా ఉండాలి కానీ.. చెత్తగా ఉండకూడదు. 'జై తెలంగాణ'.

రాష్ట్ర గీతం వెనుక ఉన్న చరిత్ర, నేపథ్యం ఏంటి?

అప్పుడు మేమంతా ఏ కార్యక్రమం మొదలు పెట్టాలన్నా అమరుల స్మృతి గీతాలనే పాడేది. అప్పుడే 'మా తెలుగు తల్లికి మల్లెపూదండ' ఉన్నట్టే మనకూ ఓ గీతం ఉండాలనుకున్నం. అప్పుడు అందెశ్రీకి నేనొక కథ చెప్పిన. ఏంటంటే.. నేను స్కూళ్లో ప్రార్థనా గీతం ముగించుకొని క్లాసుకు వెళ్లగానే ఓ విద్యార్థి 'ఆదిలాబాద్ నుంచి కూడా కాల్పులు ఎండిపోతున్నయి. కృష్ణమ్మ బిరబిరా దుంకుకుంటా పోతుంది కానీ మన బంగారు పంట లెక్కడ పండుతున్నయ్ సార్' అని ప్రశ్నించిండు. గోదావరి నీళ్లు, కృష్ణమ్మ నీళ్లు మనవి కావని, నాడున్న తెలుగుతల్లి మనది కాదని, కవులు, కళాకారులమంతా రగిలిపోయారు. అందెశ్రీతో మాట్లాడి అప్పటి ఉద్యమ అవసరాలను దృష్టిలో ఉంచుకొని 'జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం' అనే గీతం రాయించినం.

వ్యతిరేకించినవారే సంబురాల్లో

తెలంగాణ రాష్ట్ర 10వ వార్షికోత్సవంపై మోహన్ గురుస్వామి

హైదరాబాద్, జూన్ 1(నమస్తే తెలంగాణ): ఆనాడు తెలంగాణను తీవ్రంగా వ్యతిరేకించినవారే నేడు వార్షికోత్సవాల్లో జోరుగా సంబురాలు చేస్తున్నారని సెంటర్ ఫర్ పాలసీ అల్టర్‌నేటివ్ స్పీక్స్ చైర్మన్ మోహన్ గురుస్వామి అన్నారు.'తెలంగాణ 10వ వార్షికోత్సవంలోని విచిత్రం ఏంటంటే... దాన్ని వ్యతిరేకించినవారే ఇప్పుడు జోరుగా సంబరాలు చేసుకోవడంలో నిమగ్నమయ్యారు' అని ఫేస్‌బుక్‌లో పేర్కొన్నారు.

MSME-TOOL ROOM, HYDERABAD
(CENTRAL INSTITUTE OF TOOL DESIGN)
(A Government of India Society, Ministry of MSME)
Balanagar 'X' Roads, Hyderabad-500037 (TS) INDIA.
ADMISSION TO POST DIPLOMA COURSE

Course Details	Eligibility for Admission	Age Limit	Duration of Study	Batch Strength
Post Diploma in Tool Design (PDTD)	Diploma in Mechanical Engineering or Equivalent	27 years Relaxation up to 5 years for SC/ST Candidates	1 year (2 Semesters)	60

Apply Online from 01-05-2024 (Wednesday) to 30-06-2024 (Sunday) @
Further details can be obtained from prospectus available on our website under the link "Post Diploma in Tool Design Admission Notification - 2024"
Ph. No. 9502405170; Website: www.citdindia.org
Sd/-
PRINCIPAL DIRECTOR

Introducing **PANKKH**
In pursuance of the Notification No. S.O. 2900(E) Dated: 24th Oct. 2015, issued by department of Agriculture and Co-operation, Ministry of Agriculture, Govt. of India. Manufactured by Sanx Fertilisers Private Limited & Marketed by Vijayshri Agro Chemicals Pvt. Ltd., D.No. 14-6-407/A, Begum Bazar, Hyderabad - 500 012 (TS) hereby notifies that it intend to introduce the following grades of 100% water soluble mixture of Fertilizers.

S.N.	Brand Name	Name of Grade	N	P_2O_5	K_2O	Other common Specs. by weight	
01.	Pankkh	NPK 16:16:16	16	16	16	i. Moisture Content	0.5
02.	Pankkh	NPK 08:05:29	08	05	29	ii. Total Chloride	1.5
03.	Pankkh	NPK 09:40:09	09	40	09	iii. Water insoluble matter	0.5
04.	Pankkh	NPK 11:00:14	11	00	14	iv. Sodium as NaCL	0.5
05.	Pankkh	NPK 18:18:18	18	18	18	v. Lead (as Pb)	0.003
06.	Pankkh	NPK 15:15:15	15	15	15	vi. Cadmium (as Cd)	0.0025
07.	Pankkh	NPK 14:14:14	14	14	14	vii. Arsenic (as As)	0.01
08.	Pankkh	NPK 0:28:28	0	28	28		
09.	Pankkh	NPK 6.5:44:6.5	6.5	44	6.5		
10.	Pankkh	NPK 19:19:19	19	19	19		
11.	Pankkh	NPK 28:28:00	28	28	00		
12.	Pankkh	NPK 00:00:50	00	00	50		
13.	Pankkh	Potassium Scheonite	00	00	23		
14.	Pankkh	Calcium Nitrate with Boron	15.5	00	0.0	Water Soluble Calcium Boron (as B) % by weight	17.0 0.2-0.3

Contact : Mr. Brij Gopal (M) : 9440295365, Customer Care : 9490729833

pnb punjab national bank
పంజాబ్ నేషనల్ బ్యాంక్
(భారత ప్రభుత్వరంగ సంస్థ)
సర్కిల్ ఆఫీస్ నికింద్రాబాద్, 103, 8-2-248-ఎ, మహర్షి హౌస్, రోడ్ నెం.-3, బంజారాహిల్స్, హైదరాబాద్-500034, టెలిఫోన్:040-23147037
ఇమెయిల్: cosecops@pnb.co.in
సర్కిల్ ఆఫీస్ - హైదరాబాద్: రీజెన్సీ ప్లాజా, మైత్రివిహార్ ఏరియా, గాయత్రి నగర్, ఫ్లాట్ నెం.3, అమీర్‌పేట్, హైదరాబాద్-500038,
ఇమెయిల్: cohydpnd@pnb.co.in.

నిద్రాణమైన/పనిచేయని ఖాతాల మూసివేత కొరకు బహిరంగ ప్రకటన

అనేక ఖాతాలలో గత 3 సంవత్సరాల నుండి కస్టమర్ ఎటువంటి ఆపరేషన్ చేయలేదని మరియు ఈ ఖాతాలలో బ్యాలెన్స్ లేదని బ్యాంక్ గమనించింది. ఈ ఖాతాలు దుర్వినియోగం కాకుండా చూసుకోవడానికి, స్వాభావికమైన ప్రమాదాన్ని నివారించడానికి బ్యాంకు అటువంటి ఖాతాలను మూసివేయాలని నిర్ణయించింది.
అందువలన వార్తా పత్రికలలో ప్రాంతీయ భాషలో తేది: 01.05.2024న మొదటి ప్రకటన, తేది:16.05.2024న రెండవ ప్రకటన మరియు తేది: 24.05.2024న మూడవ ప్రకటన మరియు 01.05.2024న 16.05.2024, మరియు 24.05.2024న బ్యాంక్ వెబ్ సైట్ నందు పొందుపరిచిన మరియు 06.05.2024నతేది:16.05.2024న మరియు తేది: 24.05.2024న సోషల్ మీడియాలో ప్రచురించడం జరిగినది మరియు 30.04.2024 నాటికి 3 సంవత్సరాలకు పైగా తమ ఖాతాను ఆపరేట్ చేయని మరియు వారి ఖాతాలో జీరో బ్యాలెన్స్ లేదా బ్యాలెన్స్ లేని ఖాతాదారులందరికీ, సంబంధిత బ్రాంచ్‌లో KYC పత్రాలను సమర్పించడం ద్వారా ఖాతా యాక్టివేట్ చేసుకొనకపోతే, ఈ నోటీసు ప్రచురణ తర్వాత తదుపరి ఎటువంటి నోటీసు లేకుండా నెల రోజుల తర్వాత ఈ ఖాతాలు మూసివేయబడతాయి.
కస్టమర్‌లకు అసౌకర్యాన్ని నివారించడానికి, బ్యాంక్ టైమ్‌లైన్‌ను 15.06.2024 వరకు పొడిగించాలని నిర్ణయించింది. అటువంటి ఖాతాదారులందరూ 15.06.2024న లేదా అంతకు ముందు తమ ఖాతాలను యాక్టివేట్ చేసుకొనవలెనని అభ్యర్థించారు, తద్వారా వారు బ్యాంక్‌తో అంతరాయం లేని బ్యాంకింగ్ సేవలను పొందవచ్చు. 15.06.2024 నాటికి సంబంధిత బ్రాంచ్‌లో KYC డాక్యుమెంట్‌లను సమర్పించడం ద్వారా ఖాతా యాక్టివేట్ చేయబడితే మినహా, ఈ ఖాతాలు 16.06.2024న లేదా తర్వాత ఎటువంటి నోటీసు లేకుండా మూసివేయబడతాయి.
ఈ ప్రక్రియ క్రింద DEMAT ఖాతాలకు లింక్ చేయబడిన ఖాతాలు, లాకర్‌లు, యాక్టివ్ స్టాండింగ్ ఇన్‌స్ట్రక్షన్ ఉన్నవి, 25 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న కస్టమర్ ఖాతాలు, మైనర్‌ల ఖాతాలు, PMJJBY/PMSBY/SSY/APY, DBT వంటి నిర్దిష్ట ప్రయోజనం కోసం తెరవబడిన ఖాతాలు మరియు ఆర్డర్ ప్రకారం స్తంభింపజేయబడిన ఖాతాలు కోర్టు మరియు ఆదాయపు పన్ను శాఖ లేదా ఏదైనా ఇతర చట్టబద్ధమైన అటాచ్‌మెంట్స్ కలిగిన ఖాతాలు మూసివేయబడవు.
ఏదైనా ప్రశ్న/సహాయం విషయం కొరకు, మీరు మీ శాఖను సంప్రదించవలసిందిగా కోరడమైనది.
తేది: 02-06-2024 సం/- అధీకృత అధికారి

రేవంత్‌రెడ్డి.. చంద్రబాబు ఏజెంట్!

- తెలంగాణను ఆంధ్రలో కలిపే కుట్ర?
- ప్రజాకోర్టులో రేవంత్‌కు శిక్ష తప్పదు
- రాష్ట్ర గేయం నుంచి కీరవాణిని తప్పించాలి
- అందెశ్రీ.. అందనిశ్రీగా మారిపోయిండు
- కళాకారుల గర్జనలో పాశం, ప్రేమ్‌రాజ్

హైదరాబాద్ సిటీబ్యూరో, జూన్ 1 (నమస్తే తెలంగాణ): కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని ఆంధ్రాలో కలిపే కుట్ర జరుగుతున్నదని సీనియర్ జర్నలిస్టు, రాజకీయ విశ్లేషకుడు పాశం యాదగిరి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కుట్రలో ఏపీ మాజీ సీఎం చంద్రబాబు సూత్రధారి అయితే.. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి పాత్రధారి అని ధ్వజమెత్తారు. చంద్రబాబుకు రేవంత్‌రెడ్డి ఏజెంట్ అని విమర్శించారు. తెలంగాణ సినీ మ్యూజీషయన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన తెలంగాణ కళాకారుల ఆత్మగౌరవ గర్జనలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ మళ్లీ దగాపడేలా చేస్తున్నారని ఆరోపించారు. 'రేవంత్‌రెడ్డీ నీ అంతు చూస్తాం.. నువ్వు చంద్రబాబు ఏజెంటువు.. నువ్వెంత నీ బతుకెంత.. ప్రజాకోర్టులో నీకు శిక్ష తప్పదు.. బేషరతుగా తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఇక్కడి దర్శకులకే అప్పగించాలి' అని పాశం డిమాండ్ చేశారు. సంగీత దర్శకుడు కీరవాణి కాదని చోరవాణి అని విమర్శించారు. తెలంగాణ సినీ కార్మిక సంఘాల సమాఖ్య అధ్యక్షుడు, దర్శకుడు ప్రేమ్‌రాజ్ మాట్లాడుతూ కీరవాణితో పాట విడుదల చేస్తే పనైపోతుందని అనుకుంటున్నారని, విడుదలైనప్పటి నుంచే మా పని మొదలవుతుందని హెచ్చరించారు. తెలంగాణ గీతాన్ని ఊరూరా పాడించి అనేక పాటలు విడుదల చేయిస్తామని చెప్పారు. తెలంగాణ కళాకారులను కించపరిచే విధంగా గీతాన్ని కీరవాణికి అప్పగించడం సరైనది కాదన్నారు. సంగీత దర్శకుడు విష్ణు కిషోర్ మాట్లాడుతూ 9 నెలల్లో కాంగ్రెస్ భూస్థాపితమయ్యేలా కనిపిస్తున్నదని జోష్యం చెప్పారు. అందెశ్రీ.. అందనిశ్రీగా మారిపోయాడని విమర్శించారు. రేవంత్ ఆంధ్ర మేస్త్రీ కింద కింద పనిచేస్తున్నారని సభ్యుడు పృథ్వీ విమర్శించారు. కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ భవన్‌లో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్. చిత్రంలో వాసుదేవరెడ్డి, గెల్లు శ్రీనివాస్, రూప్‌సింగ్

ద్రోహుల చేతుల్లో రాష్ట్రం

- ఉత్సవాల పేటెంట్ బీఆర్ఎస్‌కే ఉంది
- కాంగ్రెస్ ఉత్సవాలు చేయడమంటే హంతకుడే సంతాప సభ పెట్టినట్టుంది:ఎర్రోళ్ల

హైదరాబాద్, జూన్ 1 (నమస్తే తెలంగాణ) : తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను జరపాల్సింది తెలంగాణవాదులే తప్ప తెలంగాణ ద్రోహులు కాదని, ఉత్సావాలు జరిపే పేటెంట్ బీఆర్ఎస్‌కే ఉందని, ద్రోహుల చేతుల్లోకి రాష్ట్రం వెళ్లిందని, తెలంగాణ అస్థిత్వాన్ని కాపాడేది బీఆర్ఎస్ మాత్రమేనని ఆ పార్టీ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ భవన్‌లో శనివారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చింది సోనియా గాంధీ అంటూ కాంగ్రెస్ నేతలు బూటకపు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. 1969 ఉద్యమంలో 369 మందిని కాంగ్రెస్ ప్రభుత్వం పొట్టనబెట్టుకోలేదా? అని ప్రశ్నించారు. ఆ ఉద్యమంలో అమరులైనవారి గుర్తుగానే గన్‌పార్క్ వద్ద స్థూపం కట్టారని గుర్తు చేశారు. మలిదశ ఉద్యమంలోనూ కాంగ్రెస్ ఎంతో మంది విద్యార్థులను, యువకులను బలితీసుకున్నదని విమర్శించారు.

కేసీఆర్ పోరాటం లేకుంటే తెలంగాణ వచ్చేదా?

కాంగ్రెస్ చరిత్ర అంతా మోసం, దగా అని, తామే తెలంగాణ తెచ్చామని కాంగ్రెస్ అనడం దయ్యాలు వేదాలు వల్లించినట్టే ఉందని శ్రీనివాస్ దుయ్యబట్టారు. 2001లో కేసీఆర్ టీఆర్ఎస్‌ను స్థాపించి పోరాడకుంటే తెలంగాణ వచ్చేదా? అని ప్రశ్నించారు. నీలం సంజీవరెడ్డి నుంచి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి వరకు కాంగ్రెస్‌ది ద్రోహాల చరిత్రేనని, ఈ రోజు కాంగ్రెస్ ఉత్సవాలు జరుపడం అంటే హంతకుడే సంతాప సభ పెట్టినట్టు ఉందని ఎద్దేవా చేశారు. ఏనాడూ జై తెలంగాణ అనని రేవంత్‌రెడ్డి సీఎం కుర్చీలో కూర్చున్నాడని, ఈ ఆరు నెలల్లో సీఎం రేవంత్ ఏనాడూ తెలంగాణ అమరుల స్థూపం వద్దకు వెళ్లలేదని, రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ఉత్సవాలు అంటే తెలంగాణవాదులు ఎవరూ హర్షించడం లేదని చెప్పారు. కాంగ్రెస్ అలసత్వం కారణంగానే ఆత్మహత్య చేసుకుంటున్నట్టు ఆత్మబలిదానం చేసుకున్నవారు తమ లేఖల్లో రాయలేదా అని ప్రశ్నించారు. తెలంగాణ కోసం నాడైనా, నేడైనా నిలబడేది బీఆర్ఎస్సేనని స్పష్టం చేశారు. దివ్యాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ వాసుదేవరెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ తప్పుకోగానే ఎన్ని కుట్రలు జరుగుతున్నాయో ప్రజలు ఆలోచించాలని సూచించారు. హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా కొనసాగించాలని కొందరు ఏపీ నేతలు అప్పుడే డిమాండ్లు పెడుతుంటే కాంగ్రెస్ మంత్రులు ఒక్కరు కూడా ఖండించలేదని, కేసీఆర్ సీఎంగా ఉంటే ఇలాంటి డిమాండ్లు వచ్చేవా? అని ప్రశ్నించారు. బీజేపీ మరోసారి అధికారంలోకి వస్తే హైదరాబాద్‌ను యూటీ చేసే ప్రమాదం లేకపోలేదని అనుమానం వ్యక్తంచేశారు.

T NEWS EDUCATION FAIR 2024
• SEMINARS • WORKSHOP • EXPO

HOW TO CHOOSE THE SUITABLE BRANCH AND RIGHT COLLEGE ?

Dr. M. SRINIVASA RAO
Associate Professor Psychologist, Author & Career Counselor
11:30 AM

Dr. DARA RAJU
Professor
SEMINAR ON WEB COUNSELLING
1:00 PM & 3:00 PM

ENTRY FREE
TODAY LAST DAY
10:00 AM - 07:00 PM
@ KAMMA SANGAM, AMEERPET, HYDERABAD.

MARRI LAXMAN REDDY GROUP OF INSTITUTIONS | VIGNAN'S UNIVERSITY | Geetanjali College of Engineering and Technology | NARAYANA IAS ACADEMY | Sri Chaitanya Educational Institutions Learn to Succeed! | GURU NANAK INSTITUTIONS HYDERABAD | STANLEY | ICFAI GROUP | BRILLIANT GROUP OF TECHNICAL INSTITUTIONS | St. PETER'S ENGINEERING COLLEGE | SHARDA UNIVERSITY Beyond Boundaries | AVANTHI | SREE DATTHA INSTITUTIONS Engineering | Pharmacy | Management | Polytechnic | B.Ed | MALLA REDDY UNIVERSITY | METHODIST COLLEGE OF ENGINEERING & TECHNOLOGY | GITAM NAAC A++ ACCREDITED | AMITY UNIVERSITY | MAESTRO DYNAMICS Destination Capitalized | Parul University NAAC A++ | Ganpat University | EduCare OVERSEAS EDUCATION | INSTITUTE OF AERONAUTICAL ENGINEERING | Vardhaman College of Engineering | Marwadi University | Telangana Today | నమస్తే తెలంగాణ

www.tnewstelugu.com